## ఓట్లు మిస్ కాకుండా చూడాలి

### ముత్యాల సునీల్ కుమార్



భీమ్ గల్, బతుకమ్మ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం లో ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా చూడాలని సంబంధిత అధికారులను, స్థానిక కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ కానిస్టెన్సీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కోరారు. బుధవారం ఆయన పట్టణ కేంద్రంలోని మూడో వార్డులో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్య వేక్షించారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



మాక్లూర్, బతుకమ్మ :మాక్లూర్ మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కర్క గంగారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలియడంతో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. గంగాధర్ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా ఉండటమే లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించాలి. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ మాక్లూర్ మండల అధ్యక్షుడు దయాకర్ రావు సొసైటీ చైర్మన్ అశోక్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు అలాగే మామిడిపల్లి సర్పంచ్ లత సాగర్ ఉప సర్పంచ్ చిరంజీవి మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## యూరప్ పర్యటనలో గణేష్ బిగాల, మహేష్ బిగాల

### లండన్‌లో లార్డ్ ఉదయ్ నాగరాజుతో సమావేశం



వెబ్ డెస్క్, బతుకమ్మ :యూరప్ పర్యటనలో భాగంగా లండన్‌లో పర్యటిస్తున్న నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, బీఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో–ఆర్డినేటర్ మహేష్ బిగాల బ్రిటిష్ పార్లమెంట్‌లో ఇటీవల లార్డ్ (ఎంపీ) హోదాకు ఎంపికైన ఉదయ్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లార్డ్ ఉదయ్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నూతన బాధ్యతల స్వీకరణకు అభినందనలు తెలిపారు. తెలుగు సమాజానికి చెందిన వ్యక్తి బ్రిటిష్ పార్లమెంట్‌లో లార్డ్ హోదాను అలంకరించడం అత్యంత అరుదైన విషయం అని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని గణేష్ బిగాల, మహేష్ బిగాల పేర్కొన్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయనను ప్రత్యక్షంగా కలిసి అభినందించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. బ్రిటన్‌లో తెలుగు సమాజం మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇలాంటి విజయాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగగా, పలు అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

# జిల్లా భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లా భద్రత, డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ నియంత్రణ, ఎన్నారై సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులతో పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా శాంతిభద్రతలు, ప్రజల భద్రత, విద్యార్థుల రక్షణ, ట్రాఫిక్ క్రమశిక్షణ, డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత, పట్టణాభివృద్ధి, ఎన్నారైలకు సంబంధించిన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో డ్రగ్స్ నియంత్రణ, ట్రాఫిక్ అవగాహన, ఈవ్‌టీజింగ్ నివారణ కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీలు ఆయా సంస్థల యాజమాన్యాలతో పాటు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, ఈవ్‌టీజింగ్, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్-100 / 1903కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. విద్యార్థుల రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రుల అనుమతి లేకుండా ద్విచక్ర వాహనాలను విద్యాసంస్థలకు తీసుకువస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మైనర్లు వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, పట్టణాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రతీ పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పోలీస్ కమిషనర్ కోరారు. పరిశుభ్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ, పర్యావరణ పరిరక్షణ, సీసీ కెమెరాల ఏర్పాటు, అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తత వంటి అంశాల్లో ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేయాలని సూచించారు. ఇటీవల ఎన్నారైలకు సంబంధించిన మోసాలు, కుటుంబ వివాదాలు, ఆస్తి సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో చర్చించారు.

విదేశాల్లో నివసిస్తున్న వారి కుటుంబ సభ్యులు మోసాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఎన్నారైలకు సంబంధించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. సమాజంలో సురక్షితమైన, మాదకద్రవ్యాల రహిత, మహిళలకు భద్రత కలిగిన, ట్రాఫిక్ క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఏర్పడాలంటే పోలీస్ శాఖతో పాటు విద్యాసంస్థలు, సెక్యూరిటీ కౌన్సిల్, తల్లిదండ్రులు, ప్రజలు సమిష్టిగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఎన్ఎస్‌సీ సెక్రటరీ డాక్టర్ కవిత రెడ్డి, ట్రెజరర్ సంతోష్, జాయింట్ సెక్రటరీలు రజనీకాంత్, శిరీష్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఉష, దుష్యంత్, హితాని, రాజీవ్ దువా, ఇనాని తదితర ఎన్ఎస్‌సీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాక్రోజ్...దేశ ద్రోహుల పార్టీ

### నీట్ పేరుతో దేశ వ్యతిరేక కలాపాలు

### ప్రజాస్వామ్యం ముసుగులో ప్రజల్ని రెచ్చగొడుతున్నారు

### రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :కాక్రోజ్ పార్టీ, దానికి మద్దతు తెలుపుతున్న పార్టీలు, నాయకులు దేశద్రోహ కార్యకలాపాలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. ప్రధాని నివాసం వద్ద అరాచకం సృష్టించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బుధవారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఒకప్పుడు ఆప్ పార్టీ సోషల్ మీడియా వాలంటీర్ గా పని చేశాడని గుర్తు చేశారు. ఒకవైపు ప్రపంచ దేశాల్లో భారత్ ఆగ్రహానికి నిలబడితే, కాంగ్రెస్ మాత్రం అధికారం కోసం అరాచక కార్యక్రమాలను చేపడుతుం దన్నారు. దేశ ప్రధాని మోదీ అభివృద్ధి పాలన చూడలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలుపుతున్న నాయకులంతా దేశద్రోహులేనని ధ్వజమెత్తారు. దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్ చుగ్ గతంలో జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంతో, ఆయనపై జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదయిందని తెలిపారు. కాక్రోచ్ పార్టీకి మద్దతు తెలిపే ప్రతి ఒక్కరూ బంగ్లాదేశ్ కి పాకిస్తాన్ కి మద్దతు తెలుపుతూ దేశ వ్యతిరేకులుగా మిగిలిపోతున్నా రన్నారు. మమతా బెనర్జీ, స్టాలిన్, అద్దంకి దయాకర్, ప్రకాష్ రాజ్.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది హిందూ వ్యతిరేకులు ఏకమవుతున్నారని చెప్పారు. నీట్ పరీక్ష పేరుతో ఢిల్లీలో అరాచకం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీట్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో అక్బర్, ఔరంగజేబు వంటి వారి చరిత్రను తొలగించినందుకా అని అన్నారు. అంతకు ముందు పోలీసులు దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకోవడంతో కొంత తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కార్ లక్ష్మీనారాయణ, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, బెల్లాల్ శశాంక్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, న్యాలం సునీత రాజు, బంటు ప్రీతి ప్రవీణ్, మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి బియ్యం సేకరణ పెంపు

### కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి కిసాన్ మోర్చా ధన్యవాదాలు



హైదరాబాద్, బతుకమ్మ :2025 – 26 రబీ సీజన్‌లో తెలంగాణ నుంచి బియ్యం సేకరణ పరిమాణాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ కిసాన్ మోర్చా తెలంగాణ అధ్యక్షులు బస్వపురం లక్ష్మి నరసయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి సేకరించాల్సిన బియ్యం పరిమాణాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచిందని తెలిపారు. అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అనుమతి ఇవ్వడం ద్వారా రైతులకు మరింత మద్దతు లభిస్తుందని ఆయనన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిలకు లక్ష్మి నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు. జూలై 8 న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కిసాన్ మోర్చా నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ ప్రతినిధులతో కలిసి ఢిల్లీలో ప్రహ్లాద్ జోషిని కలిసి తెలంగాణ రైతుల ప్రయోజనాల దృష్ట్యా బియ్యం సేకరణ పెంచాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. తమ విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. బియ్యం సేకరణ పెంపుతో పాటు అదనంగా 12 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలుకు అవకాశం ఏర్పడుతుందని, దీని ద్వారా రాష్ట్ర రైతులకు మరింత లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో గత సేకరణ సీజన్‌లకు సంబంధించిన పెండింగ్ బియ్యం నిల్వలను తెలంగాణ ప్రభుత్వం త్వరగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సిఐ) కి అప్పగించాలని లక్ష్మి నరసయ్య కోరారు. రైతుల ప్రయోజనాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు ప్రభుత్వం తన బాధ్యతలను పూర్తి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే మా లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



**No. 3(11)/2025-Py.I (389486)**
Government of India
Ministry of Consumer Affairs, Food and Public Distribution
Department of Food and Public Distribution
***

Krishi Bhawan, New Delhi.
Dated 22-07-2026

To,
The Principal Secretary to Government,
Consumer Affairs, Food & Civil Supplies Department,
Government of Telangana,
Civil Supplies Bhawan, Erramanjil, Somajiguda,
Hyderabad - 500 082.

**Subject: Enhancement of Paddy procurement estimates for Telangana during KMS 2025-26 (Rabi crop) - reg.**

Sir,

I am directed to refer to D.O. letter No. Pl(1)/122/2026 dated 21.06.2026 of Hon'ble Minister, Food & Civil Supplies, Telangana on the subject mentioned above and to convey the approval of the Government of India for enhancement of paddy procurement estimates (in terms of rice) for Telangana for KMS 2025-26 (Rabi Crop) by 08 LMT. Accordingly, the revised paddy procurement estimates for Telangana for KMS 2025-26 (Rabi) is **43.00 LMT (in terms of rice).**

2. Besides, Govt. of Telangana should ensure complete implementation of Vehicle Location Tracking System (VLTS) across the State, by 30 th September, 2026 positively.

3. This issues with the approval of Hon'ble Minister of Consumer Affairs, Food & Public Distribution.

Yours faithfully
Digitally signed by
Deependra Singh
Date: 22-07-2026
12:39:01
(Deependra Singh)
Under Secretary to the Govt. of India
Email: uspy1.fpd@nic.in

Copy for information to:

1. Chairman and Managing Director, FCI, New Delhi
2. Executive Director (Procurement), FCI HQ, New Delhi
3. Executive Director (South Zone), FCI
4. General Manager, Telangana Region, FCI
5. General Manager (Procurement/P&R), FCI HQ, New Delhi